

# నవభూమి

## తెలంగాణ

అనుబంధం

17 సెప్టెంబర్,2024 మంగళవారం పేజీలు:8

www.epaper.navabhoomi.in






# పదేళ్లు ఏం చేశారు

- తెలుగుతల్లి విగ్రహం పెట్టడానికి కేసీఆర్‌కు తీరిక లేదా?
- మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పై మండిపడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 16, నవభూమి ప్రతినిధి–** ఇది రాజకీయ వేదిక కాదు..ఇక్కడ రాజకీయాలు ప్రస్తావించడం నాకు ఇష్టం లేదు. కానీ కొంతమంది చిల్లరమల్లరగా మాట్లాడేవారికి ఈ వేదికగా నేను కొన్ని విషయాలు గుర్తు చేయదలచుకున్నా..అడ్డగోలుగా వేలకోట్లు కూడబెట్టుకున్న వాళ్లకు త్యాగం అంటే ఏమిటో గుర్తు చేయదలచుకున్నా దేశ స్వాతంత్ర్యం కోసం జైల్లో మగ్గిన చరిత్ర పండిట్ జవహర్ లాల్ నెహ్రూది దేశ స్వాతంత్ర్యం కోసం సర్వం కోల్పోయిన కుటుంబం నెహ్రూ కుటుంబం.. 563 సంస్థానాలను దేశంలో విలీనం చేయించి దేశ సమగ్రతను కాపాడిన ఘనత నెహ్రూది. మతకల్లోలాలతో దేశంలో రక్తం ఏరులై పారుతుంటే దార్శకనికతను ప్రదర్శించి శాంతిని నెలకొల్పింది సెహ్రూ కాదా?. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ ను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని దేశ భవిష్యత్ కు పునాదులు వేసిన ఘనత నెహ్రూది నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టులు సెహ్రూ మనకు అందించిన సంపద. కొంతమంది సన్నాసులు వారసత్వ రాజకీయల గురించి మాట్లాడుతున్నారు.. నెహ్రూ బ్రతికి ఉండగా ఇందిరా గాంధీ ఏ పదవి తీసుకోలేదు ఇప్పటికీ ఇందిరమ్మను పేదలు దేవతలా పూజిస్తున్నారు. బ్యాంకుల జాతీయకరణ చేసి పేదల అభివృద్ధికి కృషి చేశారు. రాజభరణాలు రద్దు చేసి ఘనత ఇందిరాగాంధీ గారిది. దళిత,గిరిజన, బలహీన వర్గాల ఆత్మగౌరవం పెరిగేలా భూములు పంచి పెట్టిన ఘనత ఇందిరమ్మది పేదోళ్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి పేదలకు సొంతింటి కలను నిజాం చేసింది ఇందిరమ్మ కాదా? లంబాడాలను ఎస్టీలలో చేర్చింది ఇందిరమ్మ కాదా? దేశంలో బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ కాదా? దేశం కోసం చివరి రక్తపు బొట్టు వరకు కృషి చేసిన త్యాగశీలి ఇందిరమ్మ.. దేశానికి నాయకత్వ సమస్య వచ్చినపుడు దేశ ప్రజల కోసం ప్రధానిగా రాజీవ్ గాంధీ బాధ్యతలు చేపట్టారు. దేశ భవిత యువత చేతుల్లో ఉండాలని 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించింది రాజీవ్ గాంధీ కాదా? రాజ్యాంగాన్ని సవరించి గ్రామ పంచాయతీలకు నిధులు చేరేలా సంస్కరణలు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీది కాదా? స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ తీసుకొచ్చింది రాజీవ్ గాంధీ కాదా? ఆడబిడ్డలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించింది రాజీవ్ కాదా..? ఐదేళ్లపాటు మహిళలకు మంత్రివర్గంలో స్థానం ఇవ్వని సన్నాసులకు మాహిళల ఆత్మ గౌరవం గురించి ఎలా తెలుస్తుంది.? దేశంలో సాంకేతిక విప్లవం తీసుకొచ్చింది రాజీవ్ గాంధీ రాజీవ్ గాంధీ దేశానికి కంప్యూటర్ పరిచయం చేసి ఉండకపోతే... కేటీఆర్ గుంటూరులో ఇడ్లీ,వడ అమ్ముకునే వాడు.. లేకపోతే సిద్దిపేటలో చాయ్ అమ్ముకునే వాడు.. రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను పరిచయం చేయడం వల్లే కేటీఆర్ ఈ స్థాయికి చేరారు. వాళ్లకు అధికారం పోయినా మదం దిగలేదు.. రాజీవ్ గాంధీ మరణించినా సోనియమ్మ ఏ పదవీ తీసుకోలేదు. 2004 నుంచి 2014 వరకు సోనియా, రాహుల్ ఏ పదవీ తీసుకోలేదు. ప్రాణ త్యాగం అంటే ఇందిరా, రాజీవ్ లది. పదవీ త్యాగం అంటే సోనియా, రాహుల్ గాంధీలది. తెలంగాణ బిడ్డ పీవీని దేశ ప్రధానిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది. దుర్మార్గుల్లా పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకుని, పదవులు పంచుకున్న వాళ్లా కుటుంబ పాలన గురించి మాట్లాడేది.. గడీలలో గడ్డి మొలవాల్సిందేనని ఆనాడు చాకలి ఐలమ్మ చెప్పింది. ఐలమ్మ స్ఫూర్తితో రాజీవ్ విగ్రహం సాక్షిగా చెబుతున్నా.. మీ ఫామ్ హౌస్ లలో జిల్లేళ్ళు మొలవాల్సిందే..అప్పటి వరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించరు..వెయ్యి ఎకరాల్లో ఫామ్ హౌస్, ప్రగతి భవన్ కట్టు కున్న మీకు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడానికి పదేళ్లు సరిపోలేదా? మేం రాజీవ్ విగ్రహం పెడతామనాగానే వీళ్లకు తెలంగాణ తల్లి విగ్రహం గుర్తొచ్చిందట.. దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన రాజీవ్ గాంధీ విగ్రహం ఇక్కడ పెట్టడం సముచితం కాదా అని తెలంగాణ ప్రజలను అడుగుతున్నా. రాజీవ్ గాంధీ విగ్రహం తొలగిస్తామని కొందరు సన్నాసులు మాట్లాడుతున్నారు.. ఎవడ్రా తొలగించేది... ఎవడొస్తాడో చూస్తా.. పదేళ్లు మీకు సోయి లేదు కాబట్టే... మేం సచివాలయంలో తెలంగాణ విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం తెలంగాణ పరిపాలనకు గుండెకాయ సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసి చూపిస్తాం.. డిసెంబర్ 9లోగా తెలంగాణ తల్లి విగ్రహం అక్కడ ఉంటుందని రాష్ట్ర ప్రజలకు మాట ఇస్తున్నాం.. ఆశ్రయం ఇచ్చిన కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే చివరి చూపుకు కూడా వెళ్లని దుర్మార్గుడు కేసీఆర్.. కానీ మేం %××ు% కి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నాం మహిళా యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టాం తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని నిర్ణయించాం.. కేసీఆర్ అధికారం పోయిందన్న అక్కసుతో ఉంది. అందుకే కొంతమంది చిల్లరగాళ్లను మనపైకి ఉసిగొల్పుతున్నారు. కాలకేయ ముఠా మిడతల దండుగా మారి తెలంగాణను మింగేసేందుకు మళ్లీ ఊళ్లమీదకు రాబోతోంది. తెలంగాణ ప్రజలారా అప్రమత్తం కండి... ఈ మిడతల దండును తెలంగాణ పొలిమేరలకు తరమాలి..

## నేడు తెలంగాణ తల్లి విగ్రహానికి

# పాలాభిషేకం

- తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థలంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ రేపు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలు
- తెలంగాణ ప్రజల్ని అవమానించిన సీఎం రేవంత్‌రెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 16:( నవభూమి ప్రతినిధి)** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సెక్రటేరియట్ ముందు తెలంగాణ అస్తిత్వం, నాగరికత, వనరులకు ప్రతీకగా నిలిచిన తెలంగాణ తల్లి విగ్రహా ఏర్పాటుకు కేటాయించిన స్థలంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటును కాదనీ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయటం తెలంగాణ తల్లిని, యావత్ తెలంగాణ ప్రజల మనోభావాలను అవమానపరచడమే. ఈ సందర్భంగా రాజకీయ లబ్ధి కోసం తెలంగాణ ప్రజలను అవమానపరిచేలా ప్రభుత్వం సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ రేపు 17,న మంగళవారంరాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కెపి.వివేకానంద్ సూచనల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి డివిజన్లు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల పరిధిలోని ఆయా ప్రాంతాలలో గల తెలంగాణ తల్లి విగ్రహాల వద్ద ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేయాలనీ కోరారు.




# నేడు నిమజ్జనం

# విద్యావేత్త రాంకిషన్‌రావు కన్నుమూత



**నేరేడుచర్ల -నవభూమి ప్రతినిధి:** విద్యావేత్త,లిటిల్ ఫ్లవర్ స్కూల్ అధినేత రాంకిషన్‌రావు(64) అనారోగ్యంతో కన్నుమూశారు. నేరేడుచర్లలో పాతికేళ్ల నుంచి లిటిల్ ఫ్లవర్ స్కూల్‌ను నిర్వహించి ఎంతో మందికి విద్యాదానం చేశారు. ఆయన శిష్యులు చాలా మంది ఉన్నత పదవుల్లో ఉన్నారు.ప్రస్తుతానికి హైదరాబాద్‌లోని వాసవీకాలనీలో ఉంటున్నారు. గత కొద్దిరోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ విజయవంతమైనప్పటికీ ఆయన వైద్యుని పర్యవేక్షణలోనే ఉన్నారు. ఇటీవల మళ్లీ అస్వస్థతకు గురవ్వడంతో బైరాముల్‌గూడాలోని గ్లోబల్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స ఫలించక సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు కన్నుమూశారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు పెద్ద కుమార్తె రచన హైదరాబాద్‌లోనే ఉండగా, చిన్న కుమార్తె మేఘ అమెరికాలో ఉంటున్నారు. ఆమె వచ్చిన తర్వాతే అంత్యక్రియలు జరుగుతాయని రాంకిషన్‌రావు బావమరిది సీనియర్ జర్నలిస్టు తోటకూర పవన్‌కుమార్ తెలిపారు.

# కేటీపీపీ పైప్ లైన్ లీకేజీ వరద మళ్లింపు

**నవభూమి కథనానికి స్పందన**



**కాటారం,సెప్టెంబర్ 16 నవభూమి ప్రతినిధి:** నెల రోజులుగా పైప్ లైన్ లీకేజీ – పట్టించుకోని అధికారులులి సోమవారం నవభూమి పత్రిక కథనానికి స్పందించిన కాటారం గ్రామ పంచాయతీ కార్యదర్శి శకీర్ ఖాన్ ఆద్వర్యంలో జేసిబి సహాయంతో ,గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి పైప్ లైన్ లీకేజీ వాటర్ రహదారి వైపు రాకుండా,ఇండ్ల ముందుకు రాకుండా చర్యలు చేపట్టి డ్రైనేజీ లకు నీరు వెళ్ళేవిధంగా జేసిబి తో క్లియర్ చేసి నీటి వరదను డ్రైనేజీ లోకి మళ్లించారు.దీనితో లీకేజీ వాటర్ రహదారి పై రాకుండా చేసారు.పైప్ లైన్ మరమ్మతులు మాత్రం కాలేదు.పైప్ లైన్ లీకేజీ కాకుండా శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.కేటిపీపీ పైప్ లైన్ కాబట్టి కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ కు సంబంధించిన అధికారులు స్పందించి పైప్ లైన్ కు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# భజన బృందానికి సన్మానం

**చొప్పదండి, సెప్టెంబర్16 (నవభూమి):** శ్రీ వెంకటేశ్వర మణికంఠ దేవాలయములో విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హనుమాన్ భజన బృందము, భక్త మార్కండేయ భజన బృందము అఖండ సంగీత భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ జిల్లా గాయకులు చీకట్ల లచ్చయ్య, చీపెల్లి రాజ మల్లయ్య అనుమాండ్ల సుధాకర్, దండే రవీందర్, వల్లాల సంతోష్ పాల్గొన్నారు. వీరందరినీ ఆలయ కమిటీ ఘనంగా సన్మానించింది. మున్సిపల్ వైస్ చైర్మన్ విజయలక్ష్మి, దండే రమాదేవి, చల్ల శివారెడ్డి , హనుమండ్ల శేఖర్, దండే కావ్య ,చిలుకునూరి శ్రీలక్ష్మి, చెట్పల్లి సరళ పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయం వద్ద గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని అయ్యప్ప సేవా సమితి మహిళలందరూ గణేష్ చాలీసా పారాయణం పది రోజులపాటు ప్రతి రోజు నిర్వహించారు



# కులగణన చేసి బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలి

■ **ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు బీసీలకు శాపం: డేగ శేఖర్ యాదవ్**



**చిన్నంబావి సెప్టెంబర్ 17 నవభూమి,** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కుల గణన చేసి బీసీలకు 42శాతం రిర్వేషన్లను కల్పించాలని ఈ.డబ్ల్యు.యస్/ రిజర్వేషన్లు బడుగులు/ వెనుకబడిన తరగతుల కు శాపంగా తయారైనట్లు చిన్నంబావి మండలానికి చెందిన విద్యావంతుడు బిసి యువ నాయకుడు డేగ శేఖర్ యాదవ్ ఈ సందర్భంగా అన్నారు, ఈ. డబ్ల్యు. యస్/ అంటే, ఉన్నత కులాల్లో ఆర్థిక వెనుకబాటు ఆధారంగా విద్య, ఉద్యోగాలలో ఇచ్చే రిజర్వేషన్లు. వీరికి మొత్తం ఉద్యోగాలల్లో 10 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నారు. సమాజంలో 5 శాతం ఉన్న వారికి 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం దుర్మార్గం. దీనివల్ల ముఖ్యంగా బీసీ అభ్యర్థులు అవకాశాలు కోల్పోతున్నారు..ఎస్సి, ఎస్టీ లకు వారి జనాభా నిష్పత్తిలో రిజర్వేషన్లు ఉండగా,సమాజంలో 55 శాతం పైగా ఉన్న బీసీ లకు 27శాతం మాత్రమే రిజర్వేషన్లు ఉన్నాయని ఉదాహరణకు "ఈ. డబ్ల్యు. యస్ రిజర్వేషన్ పొందిన మహిళా అభ్యర్థి ,బీసీ మహిళ అభ్యర్థి కన్నా తక్కువ మార్కులు తెచ్చుకున్నా ఉద్యోగం పొందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఇటీవల తెలంగాణా పోలీస్ ఉద్యోగ నియామక పరీక్ష లలో, గురుకుల ఉద్యోగ పరీక్ష లలో ఈ విషయం నిరూపణ అయినట్లు ఆయన డేగ శేఖర్ యాదవ్ అన్నారు,ఈ. డబ్ల్యు. యస్ వారికి రిజర్వేషన్లు ఇవ్వటం వల్ల మెరిట్ తెచ్చుకున్న ఎస్సి, ఎస్టీ, బీసీ అభ్యర్థులు ఓపెన్ కేటగిరీ లలో అవకాశాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.వీరు మెరిట్ తో ఓపెన్ కేటగిరీ లో ఉద్యోగం పొందినప్పుడే, ఇదే కేటగిరీ లోని కింది అభ్యర్థులకు వారి కేటగిరీ లో ఉద్యోగం తగ్గుతుందని కానీ "ఈ. డబ్ల్యు. యస్ విధానం వల్ల ఓపెన్ కేటగిరీ లో సెలెక్ట్ కావలసిన ఎస్సి, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ అభ్యర్థులు కిందికి దిగి వారి రిజర్వేషన్ కేటగిరీ లోకి వెళ్ళవలసి వస్తుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు, ఫలితంగా కొంచం తక్కువ మార్కులు వచ్చి బోర్డర్ లో సెలెక్ట్ కావలసిన రిజర్వుడ్ కేటగిరి అభ్యర్థులు ఉద్యోగం పొందలేకపోతున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు, ఈ. డబ్ల్యు. యస్/ రిజర్వేషన్లు రద్దు చేయకపోతే భవిష్యత్ లో అత్యున్నత ఉద్యోగాలల్లో వెనుకబడిన కులాల వారు చాల నష్టపోతరని ఆ ఉద్యోగాలలో సింహభాగం అగ్రకులాలవారే దక్కించుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు, పాలకులంతా అగ్రకులాల వారే కావడంతో ,ఈ రిజర్వేషన్ లపై ఏమిమాట్లాడలేకపోతున్నారని న్యాయస్థానాలు కూడా ఇటీవల కులగణనా చేయమని చెప్పింది కావున ఇది అమలు చేసి 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.బడుగు, బలహీన కులాలకు చెందిన నాయకులు, మేధావులు ఈ రిజర్వేషన్ లకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉంది..ముఖ్యంగా బీసీ నాయకులు ఉద్యమించాలి. ఎస్సి, ఎస్టీ లకు, వారి జనాభా నిష్పత్తిలో రిజర్వేషన్లు ఉన్నాయని అగ్రకులాల వారికి "ఈ. డబ్ల్యు. యస్/రూపంలో వారి జనాభాకు మించి రిజర్వేషన్లు ఉన్నాయని అన్నారు,.కానీ బీసీ లకు మాత్రంవారి జనాభాలో సగం కన్న తక్కువ రిజర్వేషన్లు మాత్రమే ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు,దీనివల్ల భవిష్యత్తు లో విద్యా, ఉద్యోగాలలో బీసీ పిల్లలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలి, బీసీ కులగణన జరగాలి, అప్పుడే అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి "ఈ. డబ్ల్యు. యస్" / రిజర్వేషన్లు పై పునర్ పరిశీలన చేసుకోవాలని ఆయన సూచించారు,చట్ట సభలలో అగ్ర కులాలు వున్నంత కాలం బీసీలకు న్యాయం ఏ రంగంలో కూడ న్యాయం జరగడం లేదని అన్నారు,

కాబట్టి అగ్ర కులాల వారిని చట్ట సభలకు పంపే ఓటును అగ్రకులాలకు వేయకుండా. నిరాకరించాలని,అప్పుడు మాత్రమే బీసీ లకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందని డేగ శేఖర్ యాదవ్ అన్నారు,

# పోగొట్టుకున్న ఫోన్‌ను సిఈఐఆర్ టెక్నాలజీతో తిరిగి అందజేత

- నెల వ్యవధిలోనే మూడు ఫోన్లు రికవరీ చేసిన బయ్యారం పోలీసులు
- స్మార్ట్ ఫోన్లు మన జీవితంలో ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది
- వ్యక్తిగత సమాచారాన్ని భద్రపరచుకోవడానికి స్మార్ట్ ఫోన్ మీదనే ఆధారపడుతున్నాం
- ఫోన్లు చోరీకి గురికాకుండా జాగ్రత్తగా ఉండాలి
- మీ స్మార్ట్ ఫోన్లు చోరీకి గురైన పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి
- బయ్యారం గార్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్




**శెట్టి.థామస్/ నవభూమి బయ్యారం సెప్టెంబర్ 16–** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కేంద్రంలో గత నెలలో కల్తీ కృష్ణ అనే వ్యక్తి తో పాటు మరో ఇద్దరు తమ స్మార్ట్ ఫోన్ పోగొట్టుకున్నారని బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా వారి ఫిర్యాదు మేరకు (%జజు×=%) సెంట్రల్ ఈక్వ్యుపెమెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ సమక్షంలో ఈరోజు బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ తిరుపతి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ గతంలో ఫోన్ పోయినా చోరీకి గురైనా ఇక అది చేతికి తిరిగి వస్తుందన్న నమ్మకం ఉండేది కాదు. కానీ ఇప్పుడు పోలీసులు (%జజు×=%) టెక్నాలజీ సాయంతో చోరీకి గురైన ఫోన్లు ఎక్కడ ఉన్నాయో ఒకటి రెండు రోజుల్లోనే ట్రాక్ చేస్తున్నారు. ఆ ప్రస్తుతం బయ్యారంలో నెల రోజుల్లోనే మూడు ఫోన్లు రికవరీ చేశామని తెలియజేశారు. అలాగే స్మార్ట్ ఫోన్లు మన జీవితంలో ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నాయని, మనకు సంబంధించిన ముఖ్యమైన వ్యక్తిగత పూర్తి డిటేల్స్ డేటాను భద్రపరచుకోడానికి స్మార్ట్ ఫోన్ మీదనే ఆధారపడుతున్నాం కాబట్టి ఫోన్లు ఎక్కడ వదిలేయకుండా అందరూ జాగ్రత్తగా ఉండాలి మీ యొక్క స్మార్ట్ ఫోన్లు చోరీకి గురైన పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని కోరారు

# ఖమ్మం వరద బాధితులకు పాస్టర్స్ ఫెలో షిప్ చేయూత

**జూలూరుపాడు, సెప్టెంబర్ 16 ( నవభూమి)–** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం నగరం లో మున్నేరు నది పొంగి పరివాహక ప్రాంతాన్ని ముంచింది.వందలాది ఇండ్లు మునిగి ప్రజల జీవనం అస్తవ్యస్తమైంది.వేలాదిమంది నిరాశ్రయులయ్యారు.ప్రభుత్వ సాయం తో పాటు మానతావాదులు స్పందించి ప్రజలను ఆదు కుంటున్నారు. ఈ క్రమంలో స్థానిక మండల క్రైస్తవ సేవకుల సంఘం పాస్టర్స్ ఫెలో షిప్ ఆధ్వర్యంలో సోమవారం వరదలతో సమస్తం కోల్పోయిన 25 క్రైస్తవ సేవకుల కుటుంబాలకు నిత్యావసర వస్తువుల తో కూడిన కిట్ లను అందించి మానవత్వం తో క్రీస్తు ప్రేమను పంచారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు కబీర్ దాస్, క్రీస్తు సేవకులు మహేష్ విక్టర్,తిమోతి,శ్రీకాంత్,ఫిలిప్పి,నిరీక్షణ రావు,శుభాకర్,అద్భుత కుమార్ తదితరులు ఉన్నారు. వినోభానగర్ బైబిలు మిషన్ ఆధ్వర్యంలో.... మండల పరిధిలోని వినోభానగర్ గ్రామానికి చెందిన బైబిలు మిషన్ పాస్టర్ శుభాకర్ ఆధ్వర్యంలో ఖమ్మం మున్నేరు పరీవాహక ప్రాంతంలోనీ వరద బాధితులకు సుమారు 25 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సుజీవరాజు, జీవన్ లు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం





**వికారాబాద్ సెప్టెంబర్ 13 నవభూమి జిల్లా ప్రతినిధి-** మండల పరిధిలోని చక్రం పల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది భజన మండలి భక్తులకి డీజే డ్యాన్సులు కోలాటాల ఆటపాటలతో నిమజ్జనం నిర్వహించారు అనంతరం లడ్డు వేలం పాటలో డాక్టర్ విష్ణు 25 వేలకు మొదటి లడ్డు కొనుగోలు చేశారు రెండవ లడ్డు గ్రామానికి చెందిన జంగయ్య 20 వేలకు సొంతం చేసుకున్నాడు అదేవిధంగా మొత్తం మొత్తం 10 లడ్లు వేలం వేశారు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాల్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు వినాయకుల వద్ద వేలం పాట సాగింది గ్రామంలో ఎలాంటి సంఘటన జరగకుండా బాల్ రెడ్డి అందరిని సమాధానపరిచి శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు

# యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ సభ్యులకు సన్మానం



**చొప్పదండి, సెప్టెంబర్ 16 (నవభూమి):** చొప్పదండి పట్టణంలోని 13వ వార్డులో యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ సభ్యులను లెక్చరర్ జక్కని పోచయ్య సోమవారం సన్మానించారు. క్లబ్ ఆధ్వర్యంలో శ్రీరామ గణేష్ నవరాత్రి ఉత్సవాలు గత 24 సంవత్సరాల నుండి కుల మతాలకతీతంగా నిర్వహిస్తున్నారు. యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ జహీరుద్దీన్ ను, సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందించారు. రానున్న రోజుల్లో కూడా ఇలాగే ఐకమత్యంగా ఉండి ఇంకా ఎన్నో సామాజిక కార్యక్రమాలు కూడా చేసుకుంటూ ముందుకు సాగాలని కోరారు. యంగ్ బాయ్స్ యూత్ సభ్యులు సంజీవ్, మంద చందు, కన్నయ్య, శ్యామ్, శేఖర్, రమేష్, కాజు, షాబీర్, , మోహన్, లక్ష్మణ్, ప్రవీణ్, కుమార్, శ్రీరామ్, యుగేందర్, అఖిల్, బోడిగే శేఖర్, బట్టు నవీన్ పాల్గొన్నారు.

# కాల్వలో పడి ఇద్దరు చిన్నారుల మృతి

**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 16 :** మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామంలో నిర్మాణంలో ఉన్న సీతారామ ప్రాజెక్టు లో ఇద్దరు చిన్నారులు ప్రమాదవశాత్తు పడి మరణించిన సంఘటన సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మడిపల్లి శ్రీనివాసరావు కుమారుడు జితేంద్ర కుమార్ (10),పామర్తి కిషోర్ కుమారుడు శశాంక్(10) మూడో తరగతి చదువుతున్నారు.సోమవారం పాఠశాలకు సెలవు కావడంతో సమీపంలో ఉన్న సీతారామ ప్రాజెక్ట్ కాలువ ను చూసేందుకు వెళ్లి కాలుజారి అందులో పడటంతో మరణించారన్నారు.

# గణనాథునికి ఆధ్యాత్మిక ఆటపాటలతో ఘనంగా వీడ్కోలు







**నర్సాపూర్ నవభూమి:** మండల కేంద్రం కొల్చారం తో పాటు అప్పాజీపల్లి లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక విగ్రహాలకు సోమవారం ఉదయం నిమజ్జనానికి తరలించారు. స్థానిక శివాలయం, వీరభద్ర, కాళికామాత, ఆలయాల నుంచి ప్రధాన వీధుల మీదుగా శోభా యాత్రకు తరలించారు. ఎస్సై మహమ్మద్ గౌస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మండల కేంద్రం లో 20, అప్పాజీపల్లి లో 12 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. నీలగవిండ్ల వినాయక మండపం నుంచి వినాయక నిమజ్జనంలో యువత పరమశివుని గుర్తులు గల తెల్లని కుర్తాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి కాగా అప్పాజీపల్లి లో ఆదివారం రాత్రి నిమజ్జనం కు బయలు దేరగా కొల్చారం లో సోమవారం ఉదయం నిమజ్జనానికి తరలించి డబ్బు చప్పులతో యువకుల నృత్యాలు, చిన్నారుల కోలాటం తో ఘనంగా శోభా యాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో వడ్ల ప్రభాకర్,జూలకంటి నాగేందర్, జూలకంటి సంగమేశ్వర్ (కండక్టర్), గంగసాని రాజిరెడ్డి, సొసైటీ చైర్మన్ మనోహర్,తిమ్మన్నగారి ఆంజనేయులు,అశోక్ గౌడ్, నింగొల్ల చెన్నయ్య, చిన్న రాములు,చింతల బాలరాజ్, ఆకుల సిద్ధిరాములు,శివ కుమార్ గౌడ్,ముత్యం రఘు, టీ. సంతోష్ కుమార్, రాజేందర్ గౌడ్, సిహెచ్ భాస్కర్, ప్రశాంత్, శ్రీధర్, బ్రహ్మచారి,టీ.నవీన్, దొంకెన మల్లేశం, నాగరాజ్, పాంద్ర వెంకటేశం, శ్రీనివాస్, సార సుదర్శన్, చింతల యాదగిరి,యాదగిరి, అనిల్ హరీష్,శేఖర్, నర్సిములు,సృజన్, కావేష్, సంపత్, చౌరిగారి సంతోష్, నాగరాజు,అప్పాజీపల్లిలో మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్ ( గజినీ ) దన్ రాజ్, యాదగిరి, గోపాల్, యాదగిరి, నర్సిములు వీరేశం,కిషన్, నర్సిములు,ఏగొండ, నరేందర్ గౌడ్,తిరుపతి,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ఊరేగింపులో డీజేలకు అనుమతి లేదు

- ఊరేగింపుగా వెళ్లే దారిలో కరెంటు వైర్లను తగలకుండా జాగ్రత్తగా చూసుకోవాలి
- చెరువుల వద్దకు చిన్న పిల్లలను రాకుడదు
- రాత్రి 10 గంటలలోపు నిమజ్జనం పూర్తి చేయాలి
- బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ కోగిల తిరుపతి




**శెట్టి.థామస్ / నవ భూమి సెప్టెంబర్ 16 బయ్యారం-** మండల కేంద్రంలో గత వారం రోజులుగా గణేశ్ నవరాత్రుల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. ముఖ్యంగా ఈ ఏడాది ఎన్నాడు లేని విధంగా ప్రతి వీధిలోన్ను ఆ గణనాథుడు కొలువుదీరున్నాడు.ఇదిలా ఉండగా వినాయక నవారాత్రలు ముగియనున్న నేపథ్యంలోనే జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ తిరుపతి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు కొన్ని సూచనలు చేశారు. ఆ సూచనలో ముఖ్యమైనవి గణేష్ నిమజ్జనం ఊరేగింపు సందర్భంగా డీజే లకు ఎటువంటి అనుమతి లేదని నిబంధనను అతిక్రమించినట్లయితే డీజే యజమానులు మరియు ఉత్సవ కమిటీ నిర్వాహకులపై చర్యలు తీసుకొనబడనని, నిమజ్జనం ఊరేగింపులో రెచ్చగొట్టే ప్రసంగాలు, అశ్లీల నృత్యాలు చేయరాదని ఊరేగింపుగా వెళ్లే దారిలో కరెంటు వైర్లు తగలకుండా జాగ్రత్తగా చూసుకోవాలని, చెరువుల వద్ద నిమజ్జనం సమయంలో చిన్న పిల్లలను అనుమతించరాదని గజ ఈతగాళ్లు మాత్రమే నీటిలో దిగవలెనని, నిమజ్జనం చేయు ప్రదేశంలో వెలుతురు ఉండేట్లు చూసుకోవాలని రాత్రి 10 గంటల లోపు నిమజ్జనం పూర్తి చేయలని తెలియజేశారు...

# జిల్లాలో వరల్డ్ బార్బర్స్ డే



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి-** జిల్లాలోని నాయి బ్రాహ్మణులు వరల్డ్ బార్బర్ డే ను సోమవారంఘనంగా జరిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంతో పాటు అనేక మండలాలలో నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ చేశారు. బయ్యారం మండల కేంద్రంలో కూడా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో జండా విష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దేశాయ్ రాము, ఉపాధ్యక్షుడు ఆలేటి గణేష్, ప్రధాన కార్యదర్శి ఆది మూల ఇంద్రయ్య, కోశాధికారిదాసరి సతీష్,ప్రచార కార్యదర్శి దాసరి యాకయ్య, సభ్యులు వీరభద్రం, సైదులు, కృష్ణ, శ్రీను, నరేష్, వినయ్, సతీష్ శీను, వినయ్, నాగేశ్వరరావు, ప్రసాద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# లడ్డును 25 వేలకు దక్కించుకున్న గోపాల్



**నర్సాపూర్ నవభూమి:** నవరాత్రులు పూజలందుకొని భక్తుల ప్రసాద వితరణ కోసం సిద్దమైన లడ్డును అర్రాజ్ లో 25 వేలకు తిమ్మాక్కపల్లి గోపాల్ దక్కించుకున్నారు. కొల్చారంమండల పరిధిలోని అప్పాజీపల్లి లో జై దుర్గ భవాని గణేష్ మండలి లడ్డును సోమవారం మండపం వద్ద వేలంపాట నిర్వహించగా 25,000 వేల రూపాయలకు తిమ్మక్క పల్లి గోపాల్ కైవసం చేసుకున్నారు. అనావాయితీ ప్రకారం స్థానిక లక్ష్మి నర్సింహా స్వామి ఆలయం నుండి తీసుకెళ్లారు. కార్యక్రమంలోచింతకింది మహేష్, రమేష్, మల్లేశం,రాజు,తిమ్మాకపల్లి దుర్గాప్రసాద్, అశోక్ రాకేష్ ,కౌడిపల్లి ఏగొండ , కృష్ణ కొంగోటి వీరేశం కొరంపల్లి సాయికుమార్ తిమ్మాకాపల్లి యాదగిరి యువకులు యువజన నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గణపతుల శోభా యాత్ర

## శోభాయాత్ర వేదికలో పాల్గొన్న బెల్లంపల్లి ఏసిపి రవికుమార్



**(రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 16 నవభూమి)** పట్టణంలో స్థానిక రాజీవ్ చౌకలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గణేష్ నిమర్జ శోభ యాత్ర ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన శోభ యాత్ర వేదికలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పాల్గొని గణేష్ నిమర్జన శోభాయాత్రను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. పట్టణంలో నెలకొల్పిన గణపతులను నవరాత్రులు ముగుంచుకొని ఉత్సవ కమిటీ సభ్యులు కొబ్బరికాయ లు కొట్టి నిమార్జనానికి సాగనప్పారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ రాజశేఖర్, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు ఉల్లాసాన్నిస్తాయి




**చొప్పదండి, సెప్టెంబర్ 16 (నవభూమి):** కళా ఉత్సవం లాంటి కార్యక్రమాలు ఉల్లాసాన్ని కలిగిస్తాయని, ప్రాచీన నాగరికతను తెలియజేస్తుందని మున్సిపల్ కమిషనర్ కే నాగరాజు అన్నారు. నవోదయ విద్యాలయంలో సోమవారం జరిగిన కళా ఉత్సవాల ముగింపు సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 9 జిల్లాల నవోదయ విద్యార్థులు పాల్గొన్నారు. సోమవారం కరీంనగర్, నిజామాబాద్, నల్లగొండ, నాగర్ కర్నూలు జిల్లాల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులు పోటీల్లో పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచారు. వోకల్ మ్యూజిక్,డ్రామ (నల్లగొండ), నృత్యం(నాగర్ కర్నూల్),ఇకస్టమెంటల్(కరీంనగర్), స్టోరీ టెల్లింగ్(నిజామాబాద్), విజువల్ ఆర్ట్(మెదక్) ప్రథమ బహుమతి పొందారు.

**దరఖాస్తు చివరి తేది పొడిగింపు**

చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయం 2025 ఎంపిక పరీక్ష అప్లై చేసుకోవడానికి చివరి తేదీ పొడిగించినట్లు ప్రిన్సిపల్ పి మంగతాయారు తెలిపారు. ఈ నెల 16వ తేదీ నుండి 23వ తేదీకి పొడిగించారని, ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు.

# నేడు సిపిఎం పార్టీ ఆహ్వాన సంఘం సమావేశం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి



**వీపనగండ్ల సెప్టెంబర్ 17 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలో మూడవ జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం సమావేశం మంగళవారం జరగనుందని సిపిఎం మండల కార్యదర్శి డి. బాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, వనపర్తి జిల్లా సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎండి జబ్బార్ హాజరవుతున్నారని తెలిపారు.

# అంగరంగ వైభవంగా గణనాథుని నిమజ్జనం

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 16( నవభూమి ):** మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో గణనాథుని నిమజ్జనం అంగరంగ వైభవంగా జరిగింది. తొమ్మిది రోజుల నుండి నిత్యం పూజలు, అభిషేకాలు అందుకున్న గణనాథున్ని భక్తులు మంగళారతులతో ఘన స్వాగతం పలికారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో భక్తి పాటలు పాడుకుంటూ గణనాథున్ని గంగమ్మ ఒడిలోకి నిమజ్జనం చేశారు.












# భక్తి శ్రద్ధలతో గణేష్ శోభయాత్ర,నిమజ్జనం

**కాటారం,సెప్టెంబర్ 16 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలం లోని పలు గ్రామాలలో వీధి వీధిన ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రుల్లో గణపతికి పది రోజులు తొమ్మిది రాత్రులు అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించి,కుంకుమ పూజలు,సరస్వతి పూజలు నిర్వహించి, మండపాల వద్ద మహా అన్నదానాలు ఘనంగా నిర్వహించారు. పదవ రోజు సోమవారం రోజున గణపతి మండపాల వద్ద ఉద్వాసన చేసి ఉదయం పూజతో గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు చేశారు. సోమవారం ఉదయం నుండి రాత్రి వరకు వాహనాలలో భారీ ఊరేగింపు తో కోలాటాలు, నృత్యాలు చేస్తూ స్వామి వారి శోభాయాత్ర ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శోభాయాత్ర అనంతరం ఊరేగింపుగా వాహనాలలో కాళేశ్వరం త్రివేణి సంగమం లో నిమజ్జనం చేసారు. సోమవారం కొన్ని మండపాల వద్ద మహా అన్న ప్రసాద వితరణ చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు మంగళ హారతులతో స్వామి వారి ముందు శోభాయాత్ర లో పాల్గొని భక్తిని చాటుకున్నారు. యువకులు కలర్స్ చల్లుకుంటూ,నృత్యాలు చేస్తూ బాణా సంచ పేల్చుతూ స్వామి వారిని





సాగనంపారు. గణపతి బప్పా మోరియా అనే నినాదాల తో రహదారులన్నీ మారు మ్రోగాయి. పిల్లలు, పెద్దలు తేడా లేకుండా నృత్యాలు చేస్తూ స్వామి వారి శోభాయాత్ర నిర్వహించారు.













# వినాయక విగ్రహాలను భాజా భజంత్రీలతో ఊరేగింపు



**నవభూమి మోమిన్పేట్ ప్రతినిధి–** మోమిన్ పెట్ మండల పరిధిలో మోరంగపల్లి గ్రామంలో వినాయక విగ్రహాలను భాజా భజంత్రీలతో డప్పు వాయిద్యాలతో భజన కీర్తనలతో కోలాట ఆట పోటీలతో భారీగా ఊరేగింపు వెళ్లి వినాయకులను అంగరంగ వైభవంగా నిర్వహించారు. లడ్డు వేలం పాటలో హనుమాన్ మందిర్ దేవాలయం లడ్డు 72 వేల రూపాయలకు పన్నాల అంజిరెడ్డి వేలంలో దక్కించుకున్నారు రెండు లడ్డు మంగలకుంట్ల పాపిరెడ్డి 72 వేలకు దక్కించుకున్నారు అదేవిధంగా అంబేద్కర్ యువజన సంగం జోడు స్తంభాలు కాడి ఫస్ట్ లడ్డు 66 వేలకు సోమపు బాబు దక్కించుకున్నారు రెండో లడ్డు పులిగారి శంకరమ్మ 36, 000 దక్కించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు మహిళలు చిన్నలు పెద్దలు ప్రతి ఒక్కరు పాల్గొని ఘనంగా నిర్వహించారు

# గణేష్ మండపం వద్ద 51 కేజీల గణపతి లడ్డు లక్కీడ్రా

### ముఖ్య అతిథిగా హాజరైన కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్







**కాటారం,సెప్టెంబర్ 16 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రం లోని గారెపల్లి గ్రామ లక్ష్మీ దేవర ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద స్వయంకృషి స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకుడు కొట్టే సతీష్ ఆద్వర్యంలో 51 కేజీల లడ్డూను స్వామి వారికి నైవేద్యంగా పెట్టారు. అయితే ఈ లడ్డు వేలం పాట పెడితే డబ్బులు ఉన్నవారు మాత్రమే చేజిక్కించుకుంటారు అనే ఒక మంచి ఆలోచనతో సామాన్య మానవునికి కూడా అందుబాటులో ఉండాలనే విధంగా లక్కీ డ్రా సిస్టమ్ ద్వారా టికెట్ ధర 10/– పెట్టడంతో చాలా మంది ఈ లక్కీ డ్రా లో పాల్గొన్నారు. నవరాత్రుల్లో తొమ్మిది రోజులు పూజలు నిర్వహించిన గణపతి ప్రసాదం 51 కేజీల లడ్డూను నిమజ్జనం రోజు సోమవారం ఉదయం కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ చేతుల మీదుగా లక్కీ డ్రా తీశారు.లక్కీ డ్రా విన్నర్ గా జనగామ కిరణ్ కుమార్ 51 కేజీల లడ్డూను చేజిక్కించుకున్నాడు. ఆలయ అర్చకులు స్వామి వారి లడ్డూను డ్రా విజేత జనగామ కిరణ్ కుమార్ కు అందజేశాడు. ఈ కార్యక్రమంలో కాటారం ఎస్ఐ అభినవ్, స్వచ్ఛంధ సంస్థ సభ్యులు,ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామస్తులు,మహిళలు,లక్కీ డ్రా మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సును ఢీకొన్న ద్విచక్ర వాహనం యువకుడి మృతి

**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 16 :** ఆర్టీసీ అద్దె బస్సు ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం పట్టణ శివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామానికి చెందిన తాటి శ్రీరామ్(25) సత్తుపల్లి డిపోకు చెందిన టీఎస్ 04 యు డి 0892 ఆర్టీసీ అద్దె బస్సు ఖమ్మం వైపు నుంచి సత్తుపల్లి కి వస్తుండగా కిష్టారం వై జంక్షన్ సమీపంలో వెనుక వైపు నుంచి బైక్ పై వస్తూ బస్సును ఓవర్ టేక్ చేస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

# చక్రంపల్లిలో వినాయకుని లడ్డూ కైవసం చేసుకున్న ముస్లిం యువకుడు ఎండి ఖాదర్





**వికారాబాద్ సెప్టెంబర్ 16 నవభూమి జిల్లా ప్రతినిధి–** మోమిన్ పేట మండలంలోని చక్రం పల్లి గ్రామంలో కుల మతాలకతీతంగా పండుగలు అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని దేవుడు ఒక్కడేనని హిందూ ముస్లింలు కలిసికట్టుగా జీవించాలని తపలతో శివాజీ యూత్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహం వద్ద గణేశుని లడ్డు వేలం పాటలో ముస్లిం యువకుడు ఎండి ఖాదర్ 30000 కు వేలంపాటలు జక్కించుకున్నాడు రెండవ లడ్డులు నరేష్ దక్కించుకున్నాడు శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహానికి భాజా భాజా భజన్ శ్రీలత కోలాటాల ఆట ల మధ్య ఊరేగింపు ఘనంగా సాగింది సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది

# దేవరాంపల్లిలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం: పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి

**వికారాబాద్ సెప్టెంబర్ 13 నవభూమి జిల్లా ప్రతినిధి–** వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పేట మండల పరిధిలోని దేవరామ్ పల్లి గ్రామంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహానికి సోమవారం నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు భక్తుల ఆటపాటలతో భజన మండలి కీర్తన లతో డిజె డాన్స్ లతో యువకులు ఉల్లాసంగా ఉత్సాహంగా డాన్సులు చేస్తూ నిమజ్జల కార్యక్రమానికి తరలి వెళ్లారు ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి పాల్గొని ప్రతి ఒక్కరూ దైవ కించనలు భాగస్వాములు కావాలని ఆయన సూచించారు శివాజీ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యక్షించిన వినాయక విగ్రహ నికి లడ్డు ప్రసాదం వేలం వేశారు వేలంపాటలో మొదటి లడ్డు 16 వేల రూపాయలకు రెండవ లడ్డు 15500 వేల రూపాయలకు మ్యాథరి సుజ్ఞాన్ కొనుగోలు చేశారు లడ్డు కొనుగోలు చేసిన వారికి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి ఘనంగా సన్మానించి లడ్డూలను అందజేశారు నేతాజీ యువ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది





# వినాయక చౌక్ లడ్డూను కైవసం చేస్తున్న పిఏసిఎస్ మాజీ చైర్మన్ సుభాష్ గౌడ్



**వికారాబాద్ సెప్టెంబర్ 16 నవభూమి జిల్లా ప్రతినిధి–** వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పేట మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన వినాయక చౌక్ గణేష్ విగ్రహం వద్ద తొమ్మిది నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డూను పీఏసీఎస్ మాజీ చైర్మన్ సుభాష్ గౌడ్ తీవ్ర పోటీల్లో 13 వేలకు కైవసం చేసుకున్నాడు వినాయకుని లడ్డూను కైవసం చేసుకున్న సుభాష్ గౌడ్ మాట్లాడుతూ ఇకనుంచి అన్ని శుభం జరుగుతాయని లడ్డు కొనుగోలు చేసిన వారందరూ సుఖ సంతోషాలతో గడపాలని ఆయన సూచించారు గణపతి లడ్డు చేసుకున్న వారు అన్ని విధాల సుఖసంతోషాలతో గడుపుతున్నారని అందుకోసమే నేను కూడా వినాయకుని ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో సంఘ సేవకుడు మఠం బసవరాజ్ స్వామి జగతి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# టేకులపల్లిలో ఘనంగా వినాయక నిమజ్జన కార్యక్రమం రాజకీయాలకతీతంగా పాల్గొన్న ప్రజాప్రతినిధులు





**వికారాబాద్ సెప్టెంబర్ 15 నవభూమి జిల్లా ప్రతినిధి–** వికారాబాద్ జిల్లాలోని కూకట్పల్లి గ్రామం లో శ్రీ వినాయక నిమజ్జనం అంగరంగ వైభవంగా జరిగింది ఈ నిమజ్జన కార్యక్రమంలో రాజకీయాలకతీతంగా అన్ని పార్టీల నాయకులు సోదర భావంతో అందరూ ఏకమై నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు పిఏసిఎస్ చైర్మన్ బండ విష్ణువర్ధన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి భాస్కర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ పట్లోళ్ల మల్లారెడ్డి మన్మోహన్ గౌడ్ ప్రవీణ్ గౌడ్, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు గ్రామంలో భారీగా ఊరేగింపు అయితే స్థానిక అయ్యమ్మ చెరువులో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు సైతం ముందు కొట్టి త్రాగునీటి వసతి కూల్ డ్రింక్ తెరఫలా చేశారు మత బామ్మర్ది ప్రత్యేకంగా దేకులపల్లి గ్రామం జిల్లాలోని ఆదర్శంగా నిలిచింది టేకులపల్లి గ్రామాన్ని చూసి అన్ని గ్రామాలు ముందుకు వస్తే కులం మతాలకతీతంగా అందరూ సోదర భావంతో నిలువు వద్దని ప్రజలు కోరుకుంటున్నారు

# వీరుల త్యాగాల సమాధులే సజీవ సాక్ష్యం

■ చరిత్ర పుటల్లో చెరగని సంతకంలా అమరుల త్యాగాలు చితిలో కాలుతూ విప్లవాన్ని రగిలించిన వీరులు

■ నిజాం నిరంకుశత్వంపై నిప్పు రవ్వలై లేచిన సాయుధ పోరాట యోధులు

■ బయ్యారంలో 40 మంది సంకీసలో 16 మంది

■ నిజాం తూటాలకు అశువులు బాసిన అమరులు









**మద్దినేని గుట్టయ్య/ మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి-** తడి ఆరని రక్తపు చారల గుర్తులు తెలంగాణ సాయుధ పోరాటంలో అమరుల త్యాగాల అడుగడుగున గుర్తు చేస్తూనే ఉన్నాయి. రాక్షస నిజాం పాలనపై అగ్గిపిడుగులై విరుచుకుపడి పుట్టిన గడ్డ కోసం ప్రాణ త్యాగాలకు సైతం వెరవని వీరుల బలిదానాలకు సమాధులే సజీవ సాక్ష్యంగా నిలుస్తాయి. ఊపిరితో ఉండగానే మండే మంటల్లో సైతం అగ్ని కణాలై ఉద్యమానికి వన్నెల ద్ది న అమరుల త్యాగం నేటి పాలకులకు పట్టకపోయినా చరిత్ర పుటల్లో మాత్రం చెరగని ముద్ర గానే నిలిచింది.

నిజాం నిరంకుశ పాలనపై బంధువులు ఎక్కు పెట్టి యుద్ధభేరి మోగించిన బయ్యారం గడ్డ.

ప్రజా పాలన దినోత్సవం పేరుతో తెలంగాణ ప్రభుత్వం, విమోచన పేరుతో బిజెపి, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఉన్న సమయంలో జాతీయ సమైక్యత పేరుతో ఉండగా అదే వైఖరితో ఉందా ఏమైనా తన విధానాన్ని మార్చుకుందాం అనేది ఆ పార్టీ ప్రకటించాల్సింది. విలీనం పేరుతోకమ్యూనిస్టులు ఉన్నారు.విద్రోహం పేరుతో విప్లవ కారులు నాటి త్యాగాలను నెమరు వేసుకుంటున్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అశువులు బాసిన వారి త్యాగాలను స్మరించడానికి కూడా ముందుకు రాని ప్రభుత్వాలు ప్రస్తుతం మాత్రం ఏకంగా పోటీలు బడి అమరుల త్యాగాలను గుర్తు చేస్తున్నారు. మొత్తానికి మాత్రం తెలంగాణ సాయుధ పోరులో అమరులైన వారిని దాదాపు దేశంలోని రాష్ట్రంలోని పార్టీలన్నీ గుర్తించడం శుభ పరిణామం. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారికంగానే విమోచన దినోత్సవం చేస్తున్నది. ఎంఐఎం మాత్రం త్రిలింగ యాత్రకు పిలుపునిచ్చింది. కొన్ని పార్టీలు ముస్లిం ఓట్లు దూరమతాయని అభిప్రాయంతో వెనక ముందు ఆలోచించినప్పటికీ పరిణామాలు మరో తీరుగా మారి తెలంగాణ సాయుధ పోరులో అమరులైన వారిని గుర్తు చేసుకునే విధంగా పరిస్థితులు నెట్టబడ్డాయి. దాని నుండి తప్పించుకోవటం ఇష్టం లేని వారికి కూడా తప్పలేదు. 1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో భారత ప్రభుత్వంలో కలిసిపోవడంతో దీనిని బిజెపి విమోచన దినోత్సవం గా గుర్తించడం ముస్లిం రాజు పై హిందువులు పోరాడి విజయం సాధించారని భావనను బిజెపి వ్యక్తం చేయడమే గాక దానికి విమోచన దినోత్సవం గా ప్రకటించి అధికారికంగానే చేస్తున్న విషయం విధితమే. దీంతో కొన్ని ప్రధాన పార్టీలు హిందువుల ఓట్లకు ఎక్కడ గండిపడుతుందోననే భయంతో 8 ఏళ్ల అధికారంలో ఉండి బిజెపి విమోచన దినోత్సవం అని ప్రకటించిన తర్వాత టిఆర్ఎస్ పార్టీ జాతీయ సమైక్య దినోత్సవం జరపడానికి అయిష్టంగానే ముందుకు వచ్చిందనే విమర్శను ఎదుర్కొన్న విషయం విధితమే. కాంగ్రెస్ పార్టీ విలీనమైనట్లుగా చెప్పుచున్నది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈసారి సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవం గా అన్ని జిల్లా కేంద్రాల్లో జరపాలని జాతీయ జెండా ఆవిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం విధిత మే.తెలంగాణ ప్రజలు జాగిరిధర్, జమిందార్ భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా, బానిస సంకెళ్ల నుండి విముక్తి కోసం స్వేచ్ఛ వాయువులు పీల్చుకోవడం కోసం పోరాడిన అనేకమంది నిజాం తూటాలకు బలయ్యారు. నిజాం పాలన నుండి విముక్తి కోసం భూమిలేని పేదలు సాయుధ పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన పోరులో భూస్వాముల నుండి పేదలకు 10 లక్షల ఎకరాలు పంచి పెట్టారు. ఈ సమయంలోనే నిజాం చుట్టాలకు 1500 మంది అశువులు బా శారు. పదివేల గ్రామాలు కమ్యూనిస్టులు ఆధీనంలోకి వెళ్లడమే గాక గ్రామ పాలన కూడా నడిచేది. ఇక నిజాం కమ్యూనిస్టులతో పోరాడే శక్తి లేక పోవడంతో నిజాం ఒక విధంగా నెహ్రూ ప్రభుత్వ సహకారం కోరడం, వెంటనే సర్దార్ వల్లభాయ్ పటేల్ సెప్టెంబర్ 13న వచ్చి సెప్టెంబర్ 17 తేదీన నిజాము నుండి స్వాధీనం చేసుకున్నారు. నిజాం సర్కార్ పటేల్ ముందు శిరసు వంచింది. దీంతో ఏడవ నిజాం ఉస్మాన్ అలీ ఖాన్ కు గవర్నర్ పదవి ఇచ్చి సముచిత స్థానం కల్పించారు. అయితే కమ్యూనిస్టులు భూస్వాముల నుండి గుంజుకున్న భూములను తిరిగి వల్లభాయ్ పటేల్ సహకారంతో భూస్వాములు తిరిగి గ్రామాలకు వచ్చి పేదల ఆధీనంలో ఉన్న భూములను లాక్కున్నారు. తమ భూములను కాపాడుకోవడం కోసం అదేవిధంగా భూస్వాముల ఆగడాల నుండి విముక్తి కోసం మరోసారి కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంలో ప్రజలు తిరగబడితే నెహ్రూ సైన్యాలు మిల్ట్రీ సైన్యం ల తుపాకీ తూటాలకు 2500 మంది బలైనారు. నిజాంపో రు లో 1500 మంది చనిపోతే సర్దార్ వల్లభాయ్ పటేల్ ముందు నిజాం లొంగిపోయిన తర్వాత చరిత్ర దీనిని కనుమరుగు చేయడం కోసమే ఇవాళ పాలకులు అసలు సత్యాన్ని కనుమరుగు చేయడం కోసమే ఇవాళ పాలకులు మరుగుపరుస్తున్న సత్యం ఎప్పుడో ఒకసారి వెలుగులోకి రాక మానదు. గతంలో కేవలం కమ్యూనిస్టులు మాత్రమే తెలంగాణ సాయుధ పోరాట అమరుల త్యాగాలను గుర్తు చేసుకునేవారు. కానీ ఇప్పుడుపోటీలు పడుతున్నారు.నాడు నెహ్రూ సైన్యాలను తెలంగాణపై పంపించకపోతే నిజాం నుండి కమ్యూనిస్టులు నాయకత్వంలో తెలంగాణ ఒక ప్రత్యేక దేశం గానే ఏర్పడి ఉండేది. నెహ్రూ సైన్యాలు వచ్చి నిజాం కు అనుకూలంగా వచ్చి నెహ్రూ సైన్యాలు మిలిటరీ కలిసి ఒకవైపు కాసిం రాజీ నాయకత్వంలో రజాకార్ మూకలు వేరువేరుగా కొన్నిచోట్ల కలిసి తెలంగాణ పల్లెలపై ధమనకాండ చేశారన్న విషయం చరిత్ర. నిజాం నుండి భారత్ లో విలీనమైన తర్వాత పేదల భూస్వాముల నుండి ఆక్రమించుకున్న భూములు తిరిగి భూస్వాముల చెంతకే చేరాయి . మరలా భూస్వాములు దేశ్ముఖులు ఆగడాలే తిరిగి కొనసాగాయి. అంటే పటేల్ సైన్యాల వల్ల ఎవరికి మేలు జరిగిందో అర్థం చేసుకోవచ్చు. అయితే తెలంగాణ పోరులో అశువులు బాసిన అమరులకు ఇప్పటికి గుర్తింపు లేదు. ఒక్క మహబూబాద్ జిల్లాలోని 56 మంది అశువులు భాసా రు. వారి వివరాలు లేవు నేటి తరానికి వాళ్ళు ఎవరో కూడా తెలియదు. అమరులు చనిపోయింది నిజాం వ్యతిరేక పోరు ఆపై విముక్తి కోసం ప్రజల కోసమే జీవితాలను త్యాగం చేశారు. కనీసం వారిని గుర్తు చేసుకోవటం కోసమైనా స్థూపాలు కూడా లేవు. పాలకులు పాలకులు స్థూపాలు నిర్మించలేదు కనీసం కమ్యూనిస్టులు కూడా ఆ పని చేయలేదు వారి త్యాగాలు వృధా కావాల్సిందేనా దీనికి బాధ్యులు ఎవరు. ఎక్కడో ఒకచోట స్థూపాలు నిర్మిస్తే అవి కూడా శిథిలావస్థకు చేరుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కావడానికి తెలంగాణ సాయుధ పోరాటమే స్ఫూర్తి. అంత ప్రాధాన్యత ఉన్న దానిని తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వారి పేర్లను రాష్ట్ర రాజధానిలో శిలాఫలకాలపై పేర్లను ఎక్కించి ఉంటే చరిత్రలో మీరు త్యాగాలు భావితరాలకు గుర్తుంటాయి. మహబూబాద్ జిల్లా బయ్యారంలో ఉన్న తెలంగాణ సాయుధ పోరాట అమరుల స్తూపం శిథిలావస్థకు చేరింది. 1948 లోనే బయ్యారం మండలం చర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న బండ్లకుంట సమీపంలో కంచర బుచ్చిమల్లు దామినేని వెంకటేశ్వరరావును నిజాం కాకి మూకలు చుట్టుముట్టి కాల్చి చంపారు. వారి శవాలను బయ్యారం గార్ల ప్రాంతాల్లో చనిపోయిన శవాలను ఎడ్ల బండ్ల గట్టి ఊరేగింపుగా తీసుకు వెళ్తూ ఎవరైనా నిజామును వ్యతిరేకిస్తే వీళ్లకు పట్టిన గత పడుతుందని హెచ్చరిస్తూ మాకు బానిసలుగానే ఉండాలని రాక్షసపాలకులు, ఇదే మండలంలో బండ్లకుంట, జాఫర్ బాద్,జగన్నా తండా, బయ్యారం, చొక్ల తండా, గ్రామాలకు చెందిన 40 మందిని కేవలం రెండు రోజుల్లోనే ప్రజలందరూ చూస్తుండగానే కాల్చి చంపారు. చివరికి దారిన పోయే గొర్రెల కాపరులను, చుట్టపు చూపుగా వచ్చిన బంధువులను సైతం కాల్చి పంపిన రాక్షసులు నిజాం పాలకులు. మహిళలపై అత్యాచారాలు దొరల భూముల్లో వ్యక్తి చాకిరి చేయించుకునేవారు. నాడు దేశముకులు, భూస్వాములు నిజాం కనుకనే ఉండేవారు నెహ్రూ సైన్యాలు వచ్చిన తర్వాత కూడా అదేవిధంగా కొనసాగింది. 1948 జనవరిలోనే 40 మంది ప్రజల సాక్షిగా తమ నిండు ప్రాణాలను అర్పించిన విషాద దినం. పంజాబ్ లోని జలియన్ వాలీబాగ్ లో 1919 ఏప్రిల్ 13న జరిగిన రీతిలోనే బయ్యారంలో, కొరివి మండలం పెరుమాండ్ల సంకేసలో 1948లో జరిగింది. నిజాం రజాకార్ల దేశముఖల, భూస్వాముల వ్యతిరేక పోరులో బయ్యారం ప్రాంతంలో తమ ప్రాణాలను అర్పించిన వారిలో బీరవెల్లి లక్ష్మయ్య, సింగరా బోయిన గంగయ్య, పోశం లచ్చయ్య, కంబాల చంద్రయ్య, కారం మల్లయ్య, లింగయ్య, ఎర్రయ్య, మాడే పాపయ్య, కారం గాదెయ్య, తాటి బాలయ్య, భూక్య సక్రం, వేములపల్లి కృష్ణ, తాటి మల్లయ్య, పొడవు లక్ష్మీ నరసయ్య, కుంజ ముత్తిలింగం, ఏపీ బాలయ్య, కుంజ జోగయ్య, మోకాళ్ళ ఎర్రయ్య, పింగళి చంద్రయ్య, దామినేని వెంకటేశ్వరరావు, కంచర బుచ్చిమల్లు, అదేవిధంగా పెరుమాండ్ల సంకిసలో 16 మంది అమరులైనారు. నిజం తుఫాకి గుండ్లకు ప్రాణాలు కోల్పోయారు. కాల్చి చంపిన తర్వాత కూడా ఈ రాక్షసులు చనిపోయిన శవాలను వదిలి వెళ్ళకుండా వరిగడ్డిని తెచ్చి అందులో వేశా రు. కొందరు నిజాం తూటాలు శరీరంలోకి దిగినప్పటికీ చనిపోకుండా బతికున్న వారిని కూడా వరిగడ్డి మంటల్లో వేసి రాక్షస ఆనందం పొందారు. నిజాం తూటాలకు బలైన వారిలో మోటమర్రి మట్టయ్య, కూరపాటి సత్తయ్య, గండు ముత్తయ్య, గంద్రాతి రామయ్య, శెట్టి అప్పయ్య, శెట్టి పెద్ద నరసయ్య ల తో పాటు 21 మందిని ఊరు చివరలో ఉన్న బందరు దొడ్డి వద్దకు తీసుకొని పోయి బండి చక్రంలా నిలబెట్టి తుపాకులతో కాల్చారు. 16 మంది కొన ఊపిరితో ఉన్నవారిని గడ్డిలో కాల్చి వేశారు.ఇందులో ఐదుగురు అసిగాయాలతో తప్పుకొని అక్కడి నుండి బయటపడ్డారు. అందులోవరి వెల్లి నాగయ్య,మందడి రామయ్య, శెట్టి నరసయ్య, కర్లపాటి భద్రయ్య, గోవర్ధనగిరి వెంకయ్యలు ఉన్నారు. వీరంతా కొంతకాలానికి మృతి చెందారు. నిజాం తూటాలకు గాయాలపాలై తప్పించుకొని అనేక సంవత్సరాలు బ్రతికిన వీరిని కనీసం ఎవరు గుర్తించలేదు వారి త్యాగాన్ని కూడా స్మరించడం లేదు. నిజాం వ్యతిరేక పోరు లో నిజాం పోలీస్ తూటాలకు బయ్యారం మండలంలోని పె త్తాలగడ్డ గ్రామానికి చెందిన గుండ్ల వీరస్వామికి తూటా దిగింది, తర్వాత ఆయనకు అమ్మ తల్లి కా వటం ఇదే సమయంలో నిజాం సైన్యం విస్తృతంగా దాడులు చేస్తుండటంతో దళం విడిచిపెట్టి పోయింది. వారం రోజులకు సోయి వొ చ్చి సమీప గ్రామానికి చేరుకొని బతికి బయటపడ్డాడు. వీరస్వామికి సం బంధించి పుచ్చలపల్లి సుందరయ్య రాసిన పుస్తకంలో ఈయన ప్రస్తావన ఉంది అయినా పాలకులు ఈ వీరస్వామిని స్వాతంత్ర సమయధుడిగా గుర్తించలేదు.. ప్రభుత్వం నాకు పింఛన్ ఇయ్యకపోయినా ఇబ్బంది లేదు యోధుడిగా గుర్తించకపోవడమే బాధగా ఉందనేది అనేకసార్లు చెప్పిన విషయం తెలిసిందే నాడు వీరస్వామి తో కలిసి పని చేసిన వారు కూడా వీరస్వామిని గుర్తించకపోవడం సరైంది కాదని అన్నారు. చివరికి పేదరికంతో బిక్షాటన చేసుకొని జీవం గడిపాడు. 8 సంవత్సరాల క్రితం మృతి చెందాడు. నిజాం వ్యతిరేక పోరులో మృతి చెందిన వీరుల త్యాగాలను భావితరాలకు గుర్తుండే విధంగా వాస్తవ విషయాలను తెలిసే విధంగా రాష్ట్ర రాజధానిలో అమరుల పేర్లతో స్థూపం నిర్మించాలి అదేవిధంగా ఆయా ప్రాంతాల్లో చనిపోయిన వారికోసం మండల జిల్లా కేంద్రాల్లో స్మృతి చిహ్నాలు నిర్మిస్తే చరిత్రలో వారు త్యాగాలు చిరస్థాయిగా నిలిచిపోతాయి ఒకవేళ ప్రభుత్వానికి తెలంగాణ సాయుధ పోరులో మృతి చెందిన 4000 మంది అమరులతోపాటు, 1969 లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం చనిపోయిన అమరుల పేర్లు మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆత్మ బలిదానాలు చేసుకున్న అమరుల త్యాగాలను కలిపి వారి గుర్తుగా ఒకవైపు తెలంగాణ సాయుధ పోరులో మృతి చెందిన అమరుల పేర్లు, మరోవైపు 1969 లో చనిపోయిన అమరులు మరి దేశ ఉద్యమంలో చనిపోయిన అమరుల పేర్లను రెండు వైపులా లిఖించవచ్చు ఇదంతా పాలకుల చిత్తశుద్ధి పైననే ఆధారపడి ఉంటుంది.

# స్థానిక ఎన్నికలే లక్ష్యంగా ముందుకు సాగాలి

- పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన ఎంపీ డీకే అరుణ
- బిజెపి పార్టీ మండలాల కార్యకర్తలకు ఎంపీ దిశా నిర్దేశం



**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ ఊహించని విధంగా పుంజుకునేందుకు, స్థానిక ఎన్నికలు సత్తా చాటేందుకు ప్రతి కార్యకర్త ఓ సైనికుని మాదిరిగా పని చేయాల్సిన అవసరం ఉందని మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ సూచించారు. సోమవారం ఈమెరకు బాలానగర్, రాజాపూర్ తదితర మండలాలకు చెందిన బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించి స్థానిక ఎన్నికల సమరంపై దేశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పార్టీ పలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్లుగా వార్డ్ మెంబర్గా విజయం సాధించాలంటే నూతన సభ్యులను చేర్పించాల్సిందేనని తెలిపారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రములో ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్నారు. భారతీయ జనతా పార్టీ కేంద్రంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలని, దేశ హితం కోసం బిజెపి చేపట్టిన కార్యక్రమాల గురించి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాలకృష్ణ, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, బిజెపి జడ్చర్ల నియోజకవర్గం ఇన్చార్జి పులమోని నర్సింహులు, బాల త్రిపుర సుందరి, మండల అధ్యక్షుడు శ్రీశైలం, అశోక్ గుప్తా, బాలానగర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు కుమార్ నాయక్, బీజేవైఎం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఆశుపల్లి వేణు కుమార్ పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతియుతంగా నిమజ్జన వేడుకలు

- పెద్ద చెల్కాతండాలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు..
- ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భుజ్యా నాయక్

**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జన వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో అవసరమని, పోలీసు శాఖ వారు జారీ చేసిన నియమా నిబంధనలు ప్రతి ఒక్క వినాయక మండపం నిర్వాహకులు పాటించాలని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సింగిల్ విండ డైరెక్టర్ భుజ్యా నాయక్ సూచించారు. సోమవారం ఈమెరకు బాలనగర్ మండల పరిధిలోని చిన్న రేవల్లి గ్రామం పెద్ద చెల్క తాండలో భక్తులు, నాయకులు భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భుజ్యా నాయక్ వినాయక మండపంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామస్తులు దేవుని ఆశీస్సులతో చల్లగా జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్ దస్రు నాయక్, నేనావత్ కిషన్ నాయక్, మాజీ ఏఎంసి డైరెక్టర్ శంకర్ నాయక్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో వరల్డ్ బార్బర్స్ డే

- జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరసవల్లి వెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరణ

**అశ్వాపురం సెప్టెంబర్ 16 నవభూమి:** అశ్వాపురం మెయిన్ రోడ్ మమతా బ్రదర్స్ హెయిర్ సెలూన్ షాపు నందు సోమవారం సమావేశం అశ్వాపురం మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో వరల్డ్ బార్బర్స్ డే జెండా ఆవిష్కరణ జరుపుకున్నారు. ఈ సందర్భంగా జండా ఆవిష్కరించిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరసవల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కులవృత్తులలో ప్రపంచ స్థాయిలో మా నాయి బ్రాహ్మణులకు ఒక ప్రత్యేకమైన రోజు ఉండటం మా కులవృత్తికి గర్వకారణంగా భావిస్తున్నామని, నేటి సమాజంలో కూడా మా నాయి బ్రాహ్మణులకు ముఖ్యంగా హిందువులకు, జననం, కళ్యాణం, మరణం వరకు కూడా ఒక ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. అటువంటి ప్రాధాన్యత కలిగిన మా కులవృత్తిని ఈ ప్రభుత్వాలు గుర్తించి ప్రత్యేక స్థానం కల్పించి సామాజికంగా ఆర్థికంగా నిలబడటానికి సహకారం అందించాలని కోరారు. అనంతరం గత 40 సంవత్సరాలుగా కులవృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న సీనియర్ నాయి బ్రాహ్మణ సభ్యుడైన చింతిరాల సీతారాములు దంపతులను శాలువాతో సత్కరించారు. మండల కమిటీ మరియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మా కుల దైవం వైద్య నారాయణ స్వామి ధన్వంతరి స్వామి చిత్రపటానికి సంఘం మండల అధ్యక్షులు మాడుగుల సమ్మయ్య దంపతులు జ్యోతి ప్రజ్వలన పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాడుగుల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి యాసాని వెంకటరమణ, పట్టణ కమిటీ అధ్యక్షుడు జిల్లా కార్యవర్గ



సభ్యుడు లింగంపల్లి నాగేశ్వరరావు తో పాటు జిల్లా నాయకులు జిల్లా సహాయ కార్యదర్శి తాటిపాముల ఐలయ్య, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు, అరసవల్లి వెంకటప్పయ్య, దడిగల కొండయ్య పట్టణ కమిటీ ఉపాధ్యక్షుడు నడికోట వెంకటేశ్వర్లు కమిటీ గౌరవ సలహాదారు అద్దంకి చిన్న పాపారావు లక్ష్మణరావు చింతిరాల సీతారాములు, గుంజాల పుల్లారావు, అరసవల్లి ప్రదీప్ చింతిరాల భద్రయ్య, మేడిపల్లి సురేష్ అద్దంకి ముత్యాలరావు శ్రీకాంత్ సాయి, ప్రసాద్, సాంబశివరావు సోమయ్య లెనిన్ మేడిపల్లి రాజయ్య ఉపేందర్ రమేష్, నాయి బ్రాహ్మణ మహిళలు, ఈశ్వరమ్మ, ఆదిలక్ష్మి, సుజాత, ధనలక్ష్మి, స్వరూప రాణి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# శ్వేత లక్ష్మారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలి

## ఆకాంక్షించిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లావుడ్య రాములు నాయక్



**జడ్చర్ల నవభూమి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, జడ్చర్ల మాజీ శాసనసభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మారెడ్డి సతీమణి శ్వేత లక్ష్మారెడ్డి అకాల మరణం ఎంతో బాధ కలిగించిందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లావుడ్య రాములు నాయక్ పేర్కొన్నారు. సోమవారం ఈమెరకు డాక్టర్ లక్ష్మారెడ్డి స్వగ్రామమైన నాగర్ కర్నూల్ జిల్లా ఆవంచ గ్రామంలో శ్వేతలక్ష్మారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగిరెడ్డి, కృష్ణయ్య గౌడ్, దుబ్బ రవికిరణ్, హరి నాయక్, బీమయ్య, వెంకటేష్ నాయక్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చర్ల మండలంలోఘనంగా ప్రపంచ బార్బర్స్ డే





**చర్ల సెప్టెంబర్ 16 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని నేడు ప్రపంచ క్షౌరవృత్తి దారుల దినోత్సవం (వరల్డ్ బార్బర్స్ డే) సందర్భంగా చర్ల మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ బైక్ ర్యాలీ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తోటపల్లి మాధవ రావు, జిల్లా నాయకులు గంద్రేటి సూర్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వర రావు, తోటపల్లి రమణ, చర్ల మండల గౌరవధ్యక్షులు సంగెపు భీంరాజు, ప్రధాన సలహాదారులు తోటపల్లి శ్రీను, మండల అధ్యక్షులు అలజంగి జోగా రావు ప్రధాన కార్యదర్శి తోటపల్లి రాంబాబు, శ్రీ కొంద్రు హరీష్, కూర్మపు అప్పాల రాజు, ఉద్దవోలు రామ్మోహన్, మహిళ నాయకులు మండల కమిటీ సభ్యులందరు పాల్గొని జయప్రదం చేశారు. మండలలో ఉన్న సంఘీయులందరికి భోజనాలు ఏర్పాటు కూడా చేయడం జరిగింది

## మహేష్ కుమార్‌కు రాగమయి శుభాకాంక్షలు

**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 16 :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుభాకాంక్షలు తెలిపారు

# మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ఖండిస్తున్నాం: భద్రాచలంలో 19న ఐద్వా జిల్లా మహాసభ



**జూలూరుపాడు, సెప్టెంబర్ 16 (నవభూమి)–** సిపిఎం పార్టీ అనుబంధ మహిళా సంఘం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం( ఐద్వా) మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం మండల కమిటీ సభ్యులు సుగుణ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేదానికి ముఖ్య అతిథిగా ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సందకూరి లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం లో మహిళల పై అత్యాచార,హత్య ఘటనలు రోజు రోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని అరికట్టవలసిన ప్రభుత్వాలు చేష్టలుడిగి చోద్యం చూస్తున్నాయని ఇది సమాజానికి మంచిది కాదని తల్లిగా,చెల్లిగా, ఇల్లాలిగా సమాజాన్ని ఆదరిస్తూ కార్మిక,కర్షక, ఉపాధి, పాలనా, ప్రతి రంగంలో మహిళలు పురుషులతో సమానంగా సేవ చేస్తున్నారని అటువంటి వారిని గౌరవించాలని కోరారు. మహిళల పై అత్యాచారాలకు పాల్పడుతున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 19వ తేదీన భద్రాచలం పట్టణంలో జిల్లా మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తాటి ఇందిరా, కొడెం సరిత,తాటి పద్మ,లక్ష్మి,వెంకటమ్మ, దమయంతి పాల్గొన్నారు.

# బస్సును ఢీకొన్న ద్విచక్ర వాహనం యువకుడి మృతి

**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 16 :** ఆర్టీసీ అద్దె బస్సు ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం పట్టణ శివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామానికి చెందిన తాటి శ్రీరామ్(25) సత్తుపల్లి డిపోకు చెందిన టీఎస్ 04 యు డి 0892 ఆర్టీసీ అద్దె బస్సు ఖమ్మం వైపు నుంచి సత్తుపల్లి కి వస్తుండగా కిష్టారం వై జంక్షన్ సమీపంలో వెనుక వైపు నుంచి బైక్ పై వస్తూ బస్సును ఓవర్ టేక్ చేస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. తలకు తీవ్రంగా గాయం కావడంతో తాటి శ్రీరామ్ సంఘటన స్థలంలోనే మరణించాడు. పోస్టుమార్టం అనంతరం మృత దేహాన్ని బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# కాల్వలో పడి ఇద్దరు చిన్నారులు మృతి



**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 16 :** మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామంలో నిర్మాణంలో ఉన్న సీతారామ ప్రాజెక్టు లో ఇద్దరు చిన్నారులు ప్రమాదవశాత్తు పడి మరణించిన సంఘటన సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మడిపల్లి శ్రీనివాసరావు కుమారుడు జితేంద్ర కుమార్ (10),పామర్తి కిషోర్ కుమారుడు శశాంక్(10) మూడో తరగతి చదువుతున్నారు. సోమవారం పాఠశాలకు సెలవు కావడంతో సమీపంలో ఉన్న సీతారామ ప్రాజెక్ట్ కాలువ ను చూసేందుకు వెళ్లి కాలుజారి అందులో పడటంతో మరణించారన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతులిద్దరూ ఒకే గ్రామం కావడంతో విషాదఛాయలు గ్రామంలో నెలకొన్నాయి

# గణపతి నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే





**ఏనుకూరు,నవభూమి, సెప్టెంబర్ 16 :** మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామంలో గణపతి పూజలో సోమవారం వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేసి వైరా నియోజకవర్గ రైతులు వేసుకున్న పంటలు బాగా పండి సస్యశ్యామలంగా ఉండాలని ఆయన కోరుకున్నారు. మండపాల వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏన్కూర్ లో గల బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు, మండల నాయకులకు శాలువాలతో సన్మానం చేశారు. మహా అన్నదాన కార్యక్రమానికి గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, భూక్యాలాలు నాయక్, పటాన్ మజీద్ ఖాన్, మేడ ధర్మారావు, ఈఊరు సైదులు, వరశంకర్ ప్రసాద్, శెట్టిపల్లి నరేష్, మాజీ ఎంపీటీసీ లచ్చిరాంనాయక్, లేళ్ళ నరసింహారావు, ఊటుకూరి రామ్మోహన్రావు, మానుకొండ శ్రీనివాసరావు, బేతు మల్ల నరసింహారావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 తెలంగాణ విద్రోహ దినం

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి




**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 16 :** సెప్టెంబర్ 17 విలీనం కాదు, విమోచన కాదు, ముమ్మాటికి తెలంగాణ విద్రోహ దినమే... సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం సిపిఐఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం నీలం రామచంద్రయ్య భవనంలో జరిగిన సదస్సులో గోకినేపల్లి మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం విరోచితంగా పోరాడి అమూల్యమైన 4000 ప్రాణాలను బలి తీసుకున్న రోజు సెప్టెంబర్ 17 విలీనం కాదన్నారు. విమోచనం ముమ్మాటికీ కాదన్నారు. విద్రోహ దినం అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ప్రాముఖ్యతను చాటి చెబుతూ జమిందారితనం, రాజరిక వ్యవస్థ గురించి వివరించారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల గురించి మాట్లాడుతూ భూస్వామ్య, రాచరిక బానిసత్వం పై తిరగబడి, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం సాగిందే విరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమన్నారు. మట్టి మనుషుల పోరాటం అది ఎట్టి మనుషుల ఆరాటం అది దొరల గడీల బానిసత్వం పై ఎక్కుపెట్టిన పోరాటమని వివరించార్ను . నైజాం రజాకారుల మూకలపై జమీందారు ఆగడాలపై సాగించిన సమర మన్నారు. నైజాం ప్రభువు భూస్వాముల జమీందారుల రక్షకుడన్నారు. జమిందారులు వేల, లక్షల ఎకరాల భూ కబ్జా దారులున్నారు. గ్రామీణ ప్రాంతాన్ని రైతాంగాన్ని తమ గుప్పిట్లో పెట్టుకుని ఆధిపత్యం చలాయించారన్నారు. ఫ్యూడల్ రాచరికపు పండగ నీడలో ప్రజలు నరక యాతన అనుభవించారన్నారు. జమీందారి విధానానికి వ్యతిరేకంగా మూడువేల గ్రామాలను బానిసత్వం నుంచి విముక్తి చేసి ప్రజలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిపెట్టి చాకిరిని రద్దుచేసి కవులు రైతులకు హక్కులు కల్పించిందన్నారు. ఈ పోరాటంలో భూమి కోసం పోరాడి అమరుడు లు గా నిలిచిన వాడే బందగి, దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ, కడవెండుకి చెందిన ఎర్రం రెడ్డి కొండల్ రెడ్డి, చాకలి యాదగిరి లాంటివారు ఎందరో అమరులు ప్రాణాలర్పించారన్నారు. అలాంటి పోరాటాలని నేడు బిజెపి సంఘ పరివార మూకలు దేశంలో స్వతంత్ర ఉద్యమాన్ని వక్రీకరించినట్లే హిందూ, ముస్లింల మధ్య పోరాటంగా చిత్రించే కుట్రకు పునాది వేస్తున్నారన్నారు. ప్రజల పోరాటంతో సంఘపరివారికి ఎటువంటి పాత్ర లేదన్నారు. ప్రజా ఉద్యమంలోనూ దానికి పైసా వంతు పాత్ర కూడా లేదన్నారు. జమీందారులను ప్ర భువుల పల్లకిలో మోసిన వీరు నేడు ప్రజల మధ్య విద్వేషాలు పెంచే ప్రయత్నం అన్నారు . ఇది ముమ్మాటికి సెప్టెంబర్ 17న విద్రోహమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో, పౌరహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కూ కలకుంట్ల రవి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఏ వెంకన్న, డివిజన్ నాయకులు బీరెల్లి లాజర్, అమర్లపూడి శరత్, పరిమళ, పుల్లారావు, మాల్యాద్రి, పౌరహక్కుల సంఘ జిల్లా నాయకులు కాటినేని శ్రీనివాస్, దుంపరాగవులు, అలివేలు, కిషోర్, పాల్గొన్నారు.

# ఖమ్మం వరద బాధితులకు పాష్టర్స్ ఫెలో షిప్ చేయూత

**జూలూరుపాడు, సెప్టెంబర్ 16 ( నవభూమి)–** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం నగరం లో మున్నేరు నది పొంగి పరివాహక ప్రాంతాన్ని ముంచింది. వందలాది ఇండ్లు మునిగి ప్రజల జీవనం అస్తవ్యస్తమైంది. వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. ప్రభుత్వ సాయం తో పాటు మానతావాదులు స్పందించి ప్రజలను ఆదు కుంటున్నారు. ఈ క్రమంలో స్థానిక మండల క్రైస్తవ సేవకుల సంఘం పాష్టర్స్ ఫెలో షిప్ ఆధ్వర్యంలో సోమవారం వరదలతో సమస్తం కోల్పోయిన 25 క్రైస్తవ సేవకుల కుటుంబాలకు నిత్యావసర వస్తువుల తో కూడిన కిట్ లను అందించి మానవత్వం తో క్రీస్తు ప్రేమను పంచారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు కబీర్ దాస్, క్రీస్తు సేవకులు మహేష్ విక్టర్,తిమోతి,శ్రీకాంత్,ఫిలిప్పి,నిరీక్షణ రావు,శుభాకర్,అద్భుత కుమార్ తదితరులు ఉన్నారు. వినోభానగర్ బైబిలు మిషన్ ఆధ్వర్యంలో.... మండల పరిధిలోని వినోభానగర్ గ్రామానికి చెందిన బైబిలు మిషన్ పాస్టర్ శుభాకర్ ఆధ్వర్యంలో ఖమ్మం మున్నేరు పరీవాహక ప్రాంతంలోనీ వరద బాధితులకు సుమారు 25 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సుజీవరాజు, శ్రీకాంత్, కరుణాకర్, జీవన్ లు పాల్గొన్నారు.